క్లుప్తంగా

జాతీయ సమైక్యతా దినోత్సవం



వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట క్రైం : ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడారు. వల్లభాయ్ పటేల్‌తో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. భారతదేశాన్ని ఐక్యం చేసిన మహావ్యక్తి ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్‌ఐలు ఐలయ్య, కుషలవ, ఆర్‌ఎస్‌ఐ సాయిరాం, ఎస్పీ సీసీ సందీప్ పాల్గొన్నారు.

యువ నాయకుడికి వీడ్కోలు



నామా ప్రవీణ్ అంతిమయాత్రలో పాడె మోస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ముఖ్య అనుచరుడు నామా ప్రవీణ్ అంత్యక్రియలు మంగళవారం చివ్వెంల మండలం గాయంవారిగూడెంలో ముగిశాయి. నామా ప్రవీణ్ గుండెపోటుతో మృతిచెందగా హైదరాబాద్ నుంచి సూర్యాపేటలోని 43వ వార్డులో ఉన్న తన నివాసానికి సోమవారం రాత్రి మృతదేహాన్ని తరలించారు. అతడి మృతదేహాన్ని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రవీణ్ అంతిమ యాత్రలో రమేష్‌రెడ్డి పాల్గొని పాడె మోశారు. కుడకుడ మీదుగా చివ్వెంల మండలం గాయం వారిగూడెంలోని వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు పూర్తి చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నాగారం : నాగారం మండల కేంద్రానికి కన్నెబోయిన అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల మంగళవారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, ఉపసర్పంచ్ కన్నెబోయిన భద్రయ్య, అనంతుల సత్తయ్య, కత్తుల వెంకన్న, చిప్పలపెల్లి సోమయ్య, ఎలుక సైదులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ వార్షికోత్సవం



తుంగతుర్తిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

తుంగతుర్తి : ఏఐటీయూసీ 104వ వార్షికోత్సవాన్ని మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బొంకూరి శ్యాంసుందర్ సివిల్ గోదాం వద్ద సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఏఐటీయూసీ ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, నాయకులు సర్వయ్య, లక్ష్మయ్య, నజీర్, మల్లయ్య, అవిలయ్య, వెంకటయ్య, శ్రీను, యాకూబ్, ఆంధ్రయ్య, సత్తయ్య, సురేష్, రమేష్, వీరస్వామి పాల్గొన్నారు.

దయాకర్‌రెడ్డి వర్ధంతి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

ఆత్మకూర్ (ఎస్) : బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కాకి దయాకర్‌రెడ్డి మూడో వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఆత్మకూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అభిమానులు, కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాకి కృపాకర్ రెడ్డి, గొట్టిముక్కుల రంగారెడ్డి, సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి, మిర్యాల వెంకటరెడ్డి, బొడ్డు వెంకన్న, తోట భద్రయ్య, కోడి రవికుమార్, కొప్పుల శేఖర్ రెడ్డి, మిర్యాల శేఖర్ రెడ్డి, కసగాని లింగయ్య, సోమిరెడ్డి సందీప్‌రెడ్డి, మండాది గోవర్ధన్, కనోజ్ వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మబ్బుల గుబులు

- వర్షాలు పడేలా ఉండడంతో ఆందోళనలో అన్నదాతలు
- ఊపందుకున్న వరికోతలు.. నిండుతున్న కొనుగోలు కేంద్రాలు
- కాంటాలు ప్రారంభం కాక కేంద్రాల్లోనే రైతుల పడిగాపులు



ఆత్మకూరులోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం



జాజిరెడ్డిగూడెం సబ్‌మార్కెట్‌యార్డులో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబోసిన రైతులు

ఆత్మకూర్ (ఎస్) : మారుతున్న వాతావరణ పరిస్థితులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాలుగైదు రోజులుగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటూ వర్షాలు పడేలా ఉన్నాయి. దీంతో పంట చేతికి వచ్చే సమయంలో ఎక్కడ నష్టపోవాల్సి వస్తోందోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముమ్మరంగా కోతలు..

ఆత్మకూరు మండలంలో రైతులు దాదాపు 30 వేల ఎకరాల దాకా వరి పంటను సాగు చేశారు. ఇందులో చాలావరకు దొడ్డురకం వరి ఉండగా.. సన్నరకం వడ్లను తక్కువ విస్తీర్ణంలోనే ఇంటి అవసరాల నిమిత్తం సాగు చేశారు. మరికొందరు రైతులు అధిక ధర ఉంటుందన్న కారణంగా చింట్లు అనే రకాన్ని సాగు చేసి నేరుగా మిల్లులు, వ్యవసాయ మార్కెట్ యార్డుకు తరలిస్తున్నారు. అయితే దొడ్డురకం సాగు చేసిన రైతులు ఇటీవల మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వడ్లను పోశారు. ఈ కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు కావొస్తున్నా ఇప్పటివరకు ఒక్క బస్తా ధాన్యాన్ని కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. మరోవైపు ముమ్మరంగా సాగుతున్న కోతల నేపథ్యంలో రోజురోజుకూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం భారీగా పేరుకుపోతోంది.

వర్షాలు పడితే రైతులకు తీవ్ర నష్టం..

మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా వర్షం పడితే కోతకు ఉన్న పొలాలు నేలకు ఒరిగి పంట దిగుబడి తగ్గుతుందని, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడుస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పైగా తేమ పేరుతో అవస్థలు పడాల్సి వస్తుందని రైతులు అంటున్నారు. కొందరు రైతులు కేంద్రాల్లో ఉన్న ఇబ్బందులు, వాతావరణ పరిస్థితుల కారణంగా దొడ్డురకం ధాన్యాన్ని మిల్లులు, యార్డుకు తరలించి తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కేంద్రాల్లో త్వరితగతిన ధాన్యం కాంటాలను ప్రారంభించాలని రైతులు వేడుకుంటున్నారు.

కేంద్రాల్లో తడిసిన ధాన్యం..

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అయితే ఈ కేంద్రాల్లోని కొన్నింటిలో కొనుగోళ్ల ప్రక్రియ మొదలు కావాల్సి ఉంది. ఇప్పటికే రైతులు సుమారు 15 వేల బస్తాల ధాన్యాన్ని పోసి ఉంచారు. శనివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షంతో జాజిరెడ్డిగూడెంలోని సబ్‌మార్కెట్ యార్డులోని ధాన్యం రాసులు పూర్తిగా తడిసిపోయాయి. మార్కెట్ ఆవరణలో పోసిన ధాన్యం రాసుల్లోకి నీళ్లు చేరాయి. అలాగే మండల వ్యాప్తంగా పలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. తాజాగా మంగళవారం తెల్లవారుజామున కూడా చిన్నపాటి వర్షం కురిసింది. దీంతో రైతులు నష్టాలమీద నష్టాలను చవి చూస్తున్నారు.

ధాన్యం కాంటాలు వేయాలి



నాలుగైదు రోజులుగా మబ్బులు పడుతున్నాయి. 20 రోజులుగా రైతులు పొలాలను కోస్తున్నారు. కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినా.. నేటికీ కాంటాలు వేయడం లేదు. రెండుమూడు రోజుల్లో స్థలం లేకుండా పోతుంది. అధికారులు వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి కాంటాలు వేయాలి.

- ఉప్పల దేవలింగం, ఆత్మకూరు, రైతు

150 బస్తాల ధాన్యం తడిసింది



వరి పంట కోసి సుమారు 150 బస్తాల ధాన్యాన్ని అమ్మడానికి జాజిరెడ్డిగూడెంలోని సబ్‌మార్కెట్ యార్డు కేంద్రంలో పోసి ఉంచాను. కానీ ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ధాన్యం మొత్తం తడిసిపోయింది. ధాన్యం రాసుల మధ్య వర్షపు నీరు చేరింది.

- పాలకుర్తి నాగయ్య, రైతు, జాజిరెడ్డిగూడెం

సామూహిక జన్మదిన వేడుకలు



సూర్యాపేటలో సామూహిక జన్మదిన వేడుకల్లో పాల్గొన్న రిటైర్డ్ ఉద్యోగులు

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయంలో సంఘం మండల అధ్యక్షుడు డి. శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన అక్టోబర్‌లో పుట్టిన రోజు ఉన్న 15 మంది సభ్యుల జన్మదిన వేడుకలను మంగళవారం వినూత్నమైన పద్ధతిలో సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది సభ్యులను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించి కేక్‌లు కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఏ హమీద్‌ఖాన్, వి.కృపాకర్‌రెడ్డి, టి.లక్ష్మీకాంతారెడ్డి, ఎస్.నాగేశ్వర్‌రావు, జి.సోమయ్య, వి.రాములు, కె.సురేందర్ రెడ్డి, బి.వీరయ్య, కె.అనంతరెడ్డి, జి.సోమేశ్వర్ రావు, కె.వెంకన్న, అరుణ జ్యోతి, ఎన్.సి.రోజా, భాస్కర చారి, పి.రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



సూర్యాపేట : ఓటు అభ్యర్థిస్తున్న సునీత

సూర్యాపేట : బీఆర్‌ఎస్ హయాంలోనే సూర్యాపేట అభివృద్ధి చెందిందని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సతీమణి సునీత అన్నారు. మంగళవారం పట్టణంలోని 14, 16వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సూర్యాపేట రూరల్ : రానున్న ఎన్నికల్లో మంత్రి జగదీష్‌రెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. మంగళవారం రామారంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాలవరపు వేణు, బొల్లం నాగరాజు, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

అర్వపల్లి : ఉమ్మడి పాలకుల పాలనలో పూర్తిగా వెనకబడిన తుంగతుర్తి నియోజకవర్గం బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కిషోర్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం కొమ్మాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగదెరి శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, కుక్కడపు సైదులు, మాదం వీరారెడ్డి, ఉదయ్, శ్రీనివాస్‌రెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బొడ్డు అయోధ్య, చెరుకుపల్లి రామస్వామితో పాటు కొంతమంది మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే కిషోర్‌కు ప్రతి ఒక్కరూ ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కందుల దశరథరామారావు, పాలసంఘం చైర్మన్ చల్లా వేణుధర్‌రెడ్డి, తండ లింగమూర్తి, బూర్గుల రాంబాబు, బూర్గుల వెంకన్న, భాగ్య, జీడి మహేష్, నాయకులు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : రామారంలో ప్రచారం..



అర్వపల్లి : కొమ్మాలలో..

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు ఓట్లడిగే హక్కు లేదు



మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు

పెన్‌పహాడ్ : ప్రజలను ఓట్లడిగే నైతిక హక్కు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు లేదని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం గాజులమల్కాపురం, చీదెళ్ల, తంగెళ్లగూడెం, చెట్లముకుందాపురం తదితర గ్రామాల్లో ప్రజా సంగ్రామ యాత్ర నిర్వహించి మాట్లాడారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు ప్రజలను మోసం చేసిన పార్టీలని అన్నారు. సూర్యాపేట జిల్లాకు రైల్వే మార్గం తీసుకురావాలంటే తనకు ఎమ్మెల్యే అనే ఆయుధం ఇవ్వాలన్నారు. జాతీయ రహదారిని ఆరులైన్లుగా మార్చడం, జిల్లా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం తన బాధ్యతని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోకల రాములు, గజ్జెల వెంకట్‌రెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, కట్కూరి కపిల్‌రెడ్డి, పోలోజు మౌనిక, వెన్న సైదిరెడ్డి, జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి, శెనగాని సతీష్, మధు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి టీకాలు

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని గ్రామాల్లో నేటి నుంచి ఈ నెల 20వ తేదీ వరకు గొర్రెలు, మేకలకు పీపీఆర్ టీకాలు వేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి వేణుగోపాల్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓడిపోతున్నామనే దాడులు

అర్వపల్లి : అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతున్నామనే భయంతోనే కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. దుబ్బాకలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తూ మంగళవారం అర్వపల్లిలో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, బొడ్డు రామలింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘించి భవనం ప్రారంభం

ఆత్మకూరు (ఎస్) : మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఏపూరు గ్రామంలో ఐదేళ్ల క్రితం అంగన్వాడీ భవనాన్ని నిర్మించారు. కానీ ఇప్పటివరకు ప్రారంభించలేదు. ఈ విషయమై గ్రామస్తులు ఎన్నోసార్లు అధికారులకు విన్నవించారు. కానీ స్పందించకపోవడం గమనార్హం. చివరకు ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉండగా సర్పంచ్ సానబోయిన రజిత సమక్షంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమారాణి మంగళవారం ఆ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై ఎంపీడీఓ మల్సూర్ నాయక్‌ను వివరణ కోరగా ఏపూరులో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని పంచాయతీ కార్యదర్శి ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రారంభించిందని అన్నారు. చర్యల నిమిత్తం జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఉద్యోగాల కల్పనలో బీఆర్‌ఎస్ విఫలం



ఎంపీటీసీని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వట్టె జానయ్యయాదవ్

భానుపురి : పదేళ్ల పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సూర్యాపేట నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ విమర్శించారు. మంగళవారం పట్టణంలోని బీఎస్పీ కార్యాలయంలో తనకు మద్దతు తెలిపిన కానిస్టేబుల్ అభ్యర్థులతో కలిసి మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్‌ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే ఆ నీళ్లు, నిధులు, నియామకాలు ఎటుపోయాయో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 46 జీఓతో నిరుద్యోగులు ఇబ్బంది పడుతుంటే మంత్రి జగదీష్ రెడ్డి కనీసం మాట్లాడకపోవడం దారుణమని తెలిపారు. అలాగే ఆత్మకూర్ (ఎస్) మండలం తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ ఉప్పల మల్లయ్యయాదవ్ తన అనుచరులతో కలిసి వట్టె జానయ్యయాదవ్ సమక్షంలో బీఎస్పీలో చేరారు. ఈ సమావేశంలో కానిస్టేబుల్ అభ్యర్థుల సంఘం అధ్యక్షుడు యాసం ప్రదీప్, మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి, లింగా నాయక్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మీర్ అక్బర్, సీనియర్ అడ్వకేట్ బాణాల విజయ్, బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ ఎలిజబెత్, పిడమర్తి ఉమేష్, పొట్టిపెంజర రమేష్, ప్రేమ్ సుందర్, శ్రీకాంత్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థులకే వడ్డెరుల మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న పుల్లయ్య

భానుపురి : తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించిన బీజేపీకే వడ్డెర కులస్తుల మద్దతు ఉంటుందని అఖిల భారత వడ్డెరుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పుతోల పుల్లయ్య అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్ రావుకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీతోనే వడ్డెర కులస్తుల సమస్యలు పరిష్కారమై న్యాయం జరుగుతుందని చెప్పారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో వడ్డెరులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు వల్లపు పరశురాం, రాజు, రూపాని నాగరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళి



తిరుమలగిరిలో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



తుంగతుర్తిలో..



నాగారంలో..



మద్దిరాలలో..

తిరుమలగిరి : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, వీరేష్, హఫీజ్, లింగయ్య, అబ్బాస్, యాకన్న, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెండెం రాంమూర్తి, పెద్దబోయిన అజయ్, కొండ రాజు, గంగరాజు, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్, నరేష్, ఎండీ అబ్దుల్, సిద్దిక్, లింగయ్య, శ్రీశైలం, నారాయణదాసు శ్రీను, రంగన్న, అఫ్జల్, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలోని నాగారం ఎక్స్‌రోడ్డులో భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్, యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు నాతి వీరమల్లు, కన్నెబోయిన వెంకటభిక్షం, కడారి సోమయ్య, బుక్క శ్రీను, బిక్కి శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలమకంటి సోమన్న, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు కొంగద్దుల ప్రవీణ్, గంట మహంకాళి, ఎస్‌కే.వలీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, విజయ్, సంపత్, వేణు, కర్ణాకర్, హుస్సేన్, పాష, అక్బర్‌పాష, షాబాస్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : భారత మొటమొదటి మహిళా ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, మండల ఉపాధ్యక్షుడు పాక అమృతమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, కసనబోయిన లింగయ్య, సంగని విద్యాసాగర్, మామునూరి ఉపేందర్, రేట్నేని వినోద్, పొన్నం వెంకన్న, దగ్గుల వెంకన్న, బత్తుల వెంకన్న, పులిగిల లింగయ్య, కూజ ఏల్లేష్, యాకయ్య, పాల్గొన్నారు.

అప్పుల రాష్ట్రంగా మారిన తెలంగాణ



అర్వపల్లిలోని వారసంతలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రయ్య

అర్వపల్లి : ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో అప్పుల రాష్ట్రంగా మారిందని తుంగతుర్తి అసెంబ్లీ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. అర్వపల్లిలోని వారసంత, కొమ్మాల, కోడూరు, సూర్యానాయక్‌తండాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికుడినైన తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్, కోక నీ్వనర్లు కాపా రవికుమార్, కూరాకుల వెంకన్న, మల్లెపాక సాయిబాబా, ఎం. యాదగిరి, దీనదయాళ్, కడియం కల్యాణ్‌చందర్, మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, కూర శంకర్, మారపాక రాములు, జిన్న అశ్విన్, పి.భిక్షంరెడ్డి, చెంచల రుక్నయ్య, బుర్ర జనార్దన్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పిస్తున్నాం



పనులు చేస్తున్న జీపీ సిబ్బంది

అర్వపల్లి : పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం అర్వపల్లిలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న రెండు పోలింగ్ కేంద్రాల వద్ద ఆవరణను, మరుగుదొడ్లను శుభ్రం చేయించే పనులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, నీటివసతి, దివ్యాంగులకు ర్యాంపుల ఏర్పాటు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సుసీతరామలింగయ్య, పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మాల మహానాడు సంయుక్త కార్యదర్శిగా వెంకన్న

చివ్వెంల : తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు సంయుక్త కార్యదర్శిగా మండల పరిధిలోని ఐలాపురం గ్రామానికి చెందిన మర్రి వెంకన్న నియమితులయ్యారు. మంగళవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తన పట్ల నమ్మకంతో నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పీపీఆర్ వ్యాక్సినేషన్ పరిశీలన

మద్దిరాల : సీజనల్ వ్యాధుల పట్ల జీవాల పెంపకందారులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం పోలుమల్లలో గొర్రెలు, మేకలకు వేసే పీపీఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అసిఫా, సిబ్బంది ప్రమీలా, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న జిల్లా అధికారి

సంస్మరణ సభలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న మండారి డేవిడ్‌కుమార్

నూతనకల్ : భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం నిర్వహించిన పోరాటంలో అమరులైన వీరులను స్మరించుకుంటూ నిర్వహించే సభలను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఆదివాసీ, గిరిజన, దళిత, బహుజన హక్కుల కోసం గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ నెల 1 నుంచి 9వ తేదీ వరకు ప్రతి గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య, బొడ్డు శంకర్, పెద్దింటి రంగారెడ్డి, కునుకుంట్ల సైదులు, దేసోజు మధు, పోలెబోయిన కిరణ్, కారింగుల వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసినందుకే ప్రజాదరణ

అనంతగిరి : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి చేసినందుకే ప్రజాదరణ కలిగి ఉన్నామని ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని త్రిపురవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ మందడి వీరమ్మరంగారెడ్డితో పాటు సుమారు 120 కుటుంబాలను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పథకాల పేరుతో రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకుతిన్నారని ఆరోపించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొణతం ఉమ, పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, గునుకుల గోపాల్‌రెడ్డి, బాణోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, నెల్లూరి వినయ్ పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కోదాడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సూచించారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడలో బీఆర్‌ఎస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు, రోజారమణి, గంధం పాండు, తొగరు రమేష్, శంకరశెట్టి కోటేశ్వరరావు, జొన్నలగడ్డ శ్రీను, సురేష్‌ప్రసాద్, కత్రం సీతారామిరెడ్డి, దేవబత్తిని వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.